## రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్‌లో రాణించిన విజేతలకు అభినందనలు


2 లో

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం 25, ఏప్రిల్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## వైద్య రంగానికి..

# అత్యంత ప్రాముఖ్యత

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు

**ఖమ్మం, ఏప్రిల్ 24: కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లురులో మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా కల్లూరు చేరుకున్న వారు పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. కల్లూరు మండల కేంద్రంలో రూ.10.50 కోట్లతో నిర్మించనున్న 50 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం కల్లూరులో రూ.1.93 కోట్లతో నూతనంగా నిర్మించనున్న పర్యవేక్షక ఇంజనీర్, నీటి పారు దల శాఖ కార్యాలయ భవనాన్ని శంకుస్థాపన చేశారు. అనంతరం పెనుబల్లిలో రూ. 7.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పెనుబల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ 6 నెలల క్రిందట ఇచ్చిన మాట ప్రకారం కల్లూరు లో ప్రభుత్వ ఆసుపత్రికి అప్‌గ్రేడ్ చేసి, నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 10.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ. 36 కోట్లతో సత్తుపల్లి లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతున్నట్లు, ఒక్కొక్క ఏఎన్‌ఎం సబ్ సెంటర్ కి రూ. 20 లక్షల. వ్యయంతో 26 సబ్ సెంటర్లు నిర్మాణంలో ఉన్నట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతులకు రూ. కోటి మంజూరు చేసినట్లు, ఐసియు, డయాలసిస్ సేవలు సత్తుపల్లి లో అందుబాటులో తెచ్చినట్లు



మంత్రి అన్నారు. ఈ సంవత్సరం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల కు ఈ సంవత్సరం అనుమతి మంజూరు అయినట్లు, ఈ జూలై లో తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో 2,950 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, ఇప్పుడు 8,000 సీట్లు ఉన్నాయన్నారు. గతంలో 20 సంవత్సరాలకు ఒక్క వైద్య కళాశాల ఏర్పాటు అయితే, గత సంవత్సరం లో 8, ఈ సంవత్సరం లో 9, రెండు సంవత్సరాల్లోనే 17 వైద్య కళాశాలలు ఏర్పాటుచేసుకున్నామన్నారు. వైద్య విద్యకు ప్రోత్సాహం ఇస్తూ, పీజీ, స్పెషలిస్టు సీట్లను డబుల్ చేసుకున్నామన్నారు. కళ్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, మిషన్ భగీరథ, ఈ నెలలో భూమి ఉన్నవారు ఇల్లు కట్టుకునే పథకం గృహాలక్ష్మి, ఇలా ఏ పథకం అయినా మహిళల గురించి ఆలోచించి అమలుచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం చేపట్టి, ప్రతి మంగళవారం మహిళలకు మహిళా డాక్టర్లు, మహిళా సిబ్బందిచే వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రొత్తగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ఖమ్మం జిల్లాలో వారం, పది రోజుల్లో ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. బిడ్డ పుట్టాక కేసీఆర్ కిట్ పథకం, బిడ్డ కడుపులో పడగానే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ప్రభుత్వం అమలుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం వైద్య కళాశాల ఏర్పాటుకు పూర్తి స్థాయి అనుమతుల ఉత్తర్వులను రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవించంద్ర, బండి పార్ధసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, టీఎస్‌ఎంఎస్‌ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, టీఎస్‌ఎంఎస్‌ఐడిసి సిఇ పి. రాజేందర్ కుమార్, ఎస్ఇ పి. దేవేందర్ కుమార్, ఇఇ ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఇర్రిగేషన్ సిఇ శంకర్ నాయక్, ఎస్ఇ ఆనంద్ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## అమిత్‌షా వ్యాఖ్యలు..

# సరికావు

### ముస్లిం మైనార్టీ ప్రజల్లో అభద్రతాభావం

### - నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, ఏప్రిల్ 24,కెరటం న్యూస్**



తెలంగాణలో అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి అగ్రనేత, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. ముస్లిం మైనార్టీ ప్రజల్లో అభద్రతా భావం పెంపొందేలా మాట్లాడటం దేశ విస్తృత ప్రయోజనాలను దెబ్బ తీస్తుందన్న విషయాన్ని గ్రహించాలని కోరారు. ముస్లింలు ఈ దేశ పౌరులేనని, ముస్లిం జనాభాలో చాలామంది అత్యంత నిరుపేదలని, చాలా దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బిసిల మాదిరిగానే వారికి కూడా రాజ్యాంగం వారి సంక్షేమానికి, అభివృద్ధి చెందడానికి రిజర్వేషన్లు కల్పించిందని, రాజ్యాంగబద్ధంగా వారికి కల్పించిన రిజర్వేషన్లను రద్దుచేస్తామని బహిరంగంగా ప్రకటన చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని నున్నా తన ప్రకటనలో తెలిపారు. మొదటి నుండి బిజెపి%--%ఆరెస్సెస్ శక్తులు రిజర్వేషన్లకు వ్యతిరేకమని, ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసి, వాటిని ఎస్సీ, ఎస్టీ, బిసి లకు అందచేస్తామని ప్రగల్భాలు మాట్లాడటం విడ్డూరమని అన్నారు. రాజ్యాంగాన్నే మార్చివేసి రిజర్వేషన్లు ఎత్తివేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని జన గణనలో కుల గణన చేయాలని, కులాల వారి లెక్కలు తీయాలని, అలా తీస్తే బిసి కులాల మధ్య వున్న వ్యత్యాసాలను తొలగించడానికి వీలవుతుందని అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నా చేయడం లేదని విమర్శించారు. నిజంగా బిజెపికి ఓబిసిలపై ప్రేమ వుంటే బిసి రిజర్వేషన్లపై వున్న 50% సీలింగ్ ఎత్తివేయాలని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్ని అప్పనంగా అదాని, అంబాని లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, దేశ సంపదను దోచి పెడుతుందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ప్రజలను నయవంచన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిజెపి ఇలాంటి ప్రకటనలు చేయకుండా ప్రజల మధ్య చిచ్చు పెట్టే చర్యలు మానుకోవాలని నున్నా తన ప్రకటనలో కోరారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్


2 లో

# రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్‌లో రాణించిన విజేతలకు అభినందనలు






ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్

ఈనెల 22 23వ తేదీలలో నల్గొండ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ నందు ఖమ్మం జిల్లా విజయపతాకాన్ని ఎగరవేసింది 13 సంవత్సరాల బాలుర విభాగంలో పరిటాల జ్వాలిత్ బంగారు పతకను సాధించాడు 13 సంవత్సరాల బాలికల విభాగంలో దుగ్గినేని బ్రాహ్మణి బంగారు పతకం కే స్పందన చంద్ర వెండి పతాకాన్ని కైవసం చేసుకున్నారు పురుషుల విభాగంలో డాక్టర్ జొన్నలగడ్డ శశికుమార్ వెండి పతాకాన్ని సాధించారు. బాలుర 13 సంవత్సరాల విభాగంలో పిట్టల మోహిత్ కాంస్య పతాకం గెలుచుకున్నాడు. 13 సంవత్సరాల బాలికల విభాగంలో పర్స వన్సిక సౌమ్య శ్రీ లు కాంస్య పతకాలను సాధించారు. 15 సంవత్సరాల బాలికల విభాగంలో ఖమ్మం చెందిన గద్దల సిరి , మామిడి ధరణి లు డబుల్ విభాగంలో వెండి పతాకాన్ని సాధించారు. 15 సంవత్సరాల




సింగల్ విభాగము నందు గద్దల సిరి మామిడి ధరణి కాంస్య పతాకాలు సాధించారు. పురుషుల డబుల్స్ విభాగము నందు డాక్టర్ శశి కుమార్ థామస్ క్యాండీలు వెండి పతాకం సాధించారు. పురుషుల విభాగం నందు లోకేష్ కాంస్య పతాకం సాధించారు. పతాకాల సాధించిన విజేతలను జిల్లా క్రీడాఅధికారి పరంధామరెడ్డి అభినందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను టేబుల్ టెన్నిస్ జిల్లా అధ్యక్షులు జంగాల సునీల్ కుమార్, గౌరవాధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డా.బాగం కిషన్ రావు, డా.సురేష్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మందటి అనంతరాములు డాక్టర్ రఘునందన్ లు అభినందించారు మెడల్స్ సాధించిన సోషల్ వెల్ఫేర్ విద్యార్థులను రీజినల్ కోఆర్డినేటర్ ప్రత్యూష జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహారెడ్డి అభినందించారు. 23 తారీకు జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవాల్లో నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి విజేతలకు బహుమతులు అందించారు మెడల్స్ సాధించటం లో కృషిచేసిన కోచ్ మరియు జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి నీ పలువురు అభినందించారు.



## వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి మాదినేని రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను మండల పరిధిలోని ఏదులాపురం గ్రామంలో సోమవారం రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాదినేని రమేశ్ మాట్లాడారు. పంట నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి రూ. 50వేలు,వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30వేలు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,రైతు సంఘం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,తోట పెద్ద వెంకటరెడ్డి,వరగాని మోహన్ రావు,దొడ్డ వెంకటప్పయ్య, దుండిగల నాగయ్య, గడ్డం లింగయ్య, మామి0డ్ల నర్సిరెడ్డి, మధు, రాం చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెల్దారుపల్లి పాఠశాలలో చిత్రకళా ప్రదర్శన



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మండలంలోని తెల్దారుప్లలి ఉన్నత పాఠశాలలో సోమ వారం చిత్ర కళా ప్రదర్శనను పాఠశాల ప్రధానోపాధ్యురాలు ఎల్. పద్మావతీ ప్రారంభించారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువు తున్న విద్యా ర్థిని,విద్యార్థులు చిత్రలేఖనం నేర్చుకున్న మెల కువల తో గీసిన చిత్రాలను దాదాపు 100కు పైగా ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్లో కాలుష్యం, కరోనా,ప్రకృతి రమణీయం,జాతీయ సమైక్యత, ప్రపంచశాంతి,నీటి సంరక్షణ,చెట్లను నాటడం,విద్యుత్ పొదుపు,ఆడపిల్లల రక్షణ,మన పండగలు, జాతీయ నాయకులు తదితర చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ లో తక్కువ ఖర్చుతో కూడిన చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉగాది చిత్రకళ ఉత్సవంలో నేషనల్ లెవెల్ ఆన్లైన్ ఆర్ట్ కాంపిటీషన్-2023లో అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన జి.నేహా, పూజిత, లావణ్యలను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కనక బండి రామారావు, గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్య,ఉపసర్పంచ్ శ్రీలత, ఆంధ్ర బ్యాంక్ సొసైటీ కర్షక సేవ సమితి టేకులపల్లి బ్రాంచ్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు ,జక్కంపూడి కృష్ణ తదితరులు పాల్గొని చిత్ర కళా ప్రదర్శనను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్రలేఖన ఉపాధ్యాయుడు పాము నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు యాదగిరి, వీరబాబు, రోజా రాణి,శాంతి శ్రీ,పార్వతి,సంధ్య, వెంకటేశ్వర్లు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాంటాలు వేయాలి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్

నేలకొండపల్లి, కెరటం న్యూస్

అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో తక్షణమే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని మక్కలను, మామిడి తోటలను సోమవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రభుత్వము, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆరుగాలం కష్టించి పంటలు పండించిన అన్నదాతకు అకాల వర్షం రూపంలో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికంది నెల రోజులు కావస్తున్న సకాలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో పాటు కాంటాలు వేసిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడంతో రైతుకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వం రావు, మారుతి కొండలరావు, సిరికొండ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ పథకం నగదు బదిలీ ద్వారా అమలు చేయాలి

### రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య శాఖా మంత్రి టి.హరీష్ రావు కి జి.యం.పి.యస్ వినతి

### యన్ సి డి సి ఆమోదం కోసం ప్రయత్నిస్తున్నాం: మంత్రి హరీష్ రావు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం పక్కదారి పట్టుకుండా నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెల మేకల పెంపొందారుల సంఘం(జిఎంపిఎస్) జిల్లా నాయకత్వం రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య శాఖా మంత్రి టి. హరీష్ రావు ని కల్సి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ వినతిపత్రం లో గత "ఏ" లిస్ట్ గొర్రెల పంపిణీలో మద్య దళారులు, కొంతమంది అధికారులు మాత్రమే బాగుపడ్డారని, పథకం అస్సలు లబ్ధిదారులైన యాదవ, కురుమలకు అన్యాయం జరిగిందని పేర్కొనడం జరిగింది. ఇప్పుడు ప్రారంభించబోయే "బి" లిస్టు గొర్రెల పంపిణీ కూడా పాత పద్ధతిలోనే పంపిణీ చేపడతామని అధికారులు తెలిపారని దీని వలన మరలా లబ్ది దారులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దీనికి తోడు ప్రతి ఒక్కరూ కుల ధ్రువీకరణ పత్రం తెచ్చుకోవాలని, మరణించిన సభ్యుల స్థానంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ తీసుకురావాలని అధికారులు చెప్తున్నారని, ఇది సరైనది కాదు ఇప్పటికే 10 నెలలుగా డబ్బులు కట్టి ఎదురుచూస్తున్నవారికి దీనివలన మరింత కాలయాపన జరిగే అవకాశం ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఖమ్మం జిల్లాకు చిత్తూరు, నెల్లూరు, కర్ణాటక జిల్లాలలో గొర్రెలు కొనుగోలు చేసి తీసుకురావాలని నిర్ణయించారని. ఇంత సుదూర ప్రాంతాల నుండి తీసుకొస్తే ఈ వేసవికాలంలో మార్గమధ్యంలోనే అనేకం చనిపోయే అవకాశం ఉందని. కావున ఇన్ని వ్యయ ప్రయాసలు లేకుండా మునుగోడు మాదిరిగా నగదు బదిలీ చేసి యాదవ, కురుమల కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం లక్ష్యం నెరవేరేలాగా చూడాలని కోరనైనది. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ నగదు బదిలీ అమలు చేయాలంటే యన్ సి డి సి ఆమోదం కావాలని ఇందు కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇతర సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భట్టు నర్సింహారావు, గాయం తిరుపతిరావు, కృషార్జున్ రావు లు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో జరిగే బిఆర్ యస్ పార్టీ ప్రతినిధుల సభను జయప్రదం చేయండి

### పిలుపునిచ్చిన నాయకులు మమత గ్రౌండ్లో జరిగే ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యాలయంలో బిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు ఎండి వై.పాష అధ్యక్షతన జరిగిన బిఆర్ టియు ఖమ్మం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ , కార్పొరేటర్ కవర్తపు మురళి , బిఆర్ టియు రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ మాట్లాడుతూ బిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో మేడే ను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు . అలాగే రేపు మమత హాస్పిటల్



గ్రౌండ్ నందు జరగబోయే ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా , బిఆర్ టియు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కరుణ, బిఆర్ టియు నగర ప్రధాన కార్యదర్శి బుర్రి వినయ్ , వైరా నియోజకవర్గ బిఆర్ టియు అధ్యక్షులు రవి , మధిర నియోజకవర్గం బిఆర్ టియు అధ్యక్షులు బాబురావు , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శంకర్ నారాయణ , బిఆర్ టియు ఆటో యూనియన్ ఖమ్మం నగర అధ్యక్షుడు వేమ సెల్వరాజ్ , ఏఎంసి దడవాయి సంఘం అధ్యక్షులు మోటే కుమార్ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జ్యోతి , టు వీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండలరావు , గ్రానైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమణ , ట్రాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి , కోల్డ్ స్టోరేజ్ హమాలీ అధ్యక్షులు మదర్ , కిరాణా జాగిర్ హమాలి అధ్యక్షుడు గురువయ్య మరియు వివిధ రంగాల నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు .



## నెల్లూరి మాణిక్యమ్మకు ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి

### సంతాపం - కుటుంబ సభ్యులకు సానుభూతి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం బలపాల గ్రామానికి చెందిన నెల్లూరి శ్రీనివాసరావు తల్లి నెల్లూరి మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం వారి ఇంటికెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాణిక్యమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. మాణిక్యమ్మ ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నెల్లూరి శ్రీనివాసరావు, బలపాల సర్పంచ్ ముండ్ల రమేష్, గ్రామ ప్రముఖులు నామ పద్మాకర్, నామ వెంకటేశ్వర్లు, నెల్లూరి రామయ్య, జవ్వాజీ శ్రీనివాసరావు, అల్లాడి నాగేశ్వరరావు, అల్లాడి సురేష్,బోనగిరి ఉపేందర్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం.. ఆందోళన చెందవద్దు...

**కొణిజర్ల, కెరటం న్యూస్**



కొనిజర్ల మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఉన్న మొగపోతుల సుశీల అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా ఈ విషయాన్ని తెలుసుకున్న,లిపొంగులేటి శీనన్న సైన్యం పెద్ద మునగాల సర్పంచ్ డాక్టర్ పరికపల్లి శ్రీను మరియు పెద్దగోపతి యూత్ అధ్యక్షులు ఊటుకూరు రంజిత్, దొడ్డ బాబు, నక్క కిషోర్, జెట్టి కృష్ణ , అనుముల కృష్ణ , అగస్టీన్ ,చార్లెస్ ,గండమాల జయరాజ్ ,కూచిపూడి వెంకటేశ్వర్లు, మోగపోతుల సుశీల కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆంటోనీ పవన్, మొగపోతుల లెనిన్, సతీష్, అజయ్, బండి నాగేశ్వరరావు, ఉసికల నవీన్, రవి, కుమార్, మహేష్, సౌజన్య, ఇతరులు మరియు పొంగులేటి శీనన్న అభిమానులు పాల్గొన్నారు.

## చరిత్ర, సైన్స్ పై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండిస్తున్నాం

### - టిఎస్ యుటిఎఫ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఎన్.సి.ఈ.ఆర్టీ సిలబస్ నుండి జీవ పరిణామ క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగిం చటాన్ని, ఇంకా చరిత్ర నుండి మొఘలుల చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను తొలగించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ పక్షాన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి. నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ చర్య చరిత్ర, సైన్స్ పై మత శక్తుల దాడిగా పేర్కొంటూ నూతన విద్యా విధానం పేరిట భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వ ధ్వంస రచన ప్రారంభమైందని ఆందోళన వ్యక్తం చేశారు. అభ్యుదయ, ప్రజాస్వామిక వాదులు, సైన్స్ ప్రేమికులు అందరూ ఈ చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్సీఈఆర్టీ తక్షణమే తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## మంత్రి హరీష్ రావు కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి అజయ్ కుమార్ ,ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర ,పార్థసారథి రెడ్డి లను మదన్ లాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురకూల నాగభూషణం, పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## వలస కూలి సందీప్ దశదిన కర్మకు హాజరైన ఎస్ఐ రామారావు



**కారేపల్లి, కెరటం న్యూస్**

చీమలపాడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన దుర్ఘటన కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన వలస కూలి,మహారాష్ట్రవాసి సందీప్ దశదిన కర్మ కార్యక్రమాలు సిపిఎం చీమలపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజల ఆర్థిక సహకారంతో సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరభద్రం కారేపల్లి ఎస్సై పి.రామారావు గారు హాజరై దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందీప్ కు నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఊరు వారు కాకపోయినప్పటికీ సందీప్ కుటుంబానికి అతని భార్య పిల్లలకు అండగా ఉండడాన్ని సిపిఎం గ్రామ శాఖను,ఊరి ప్రజలను అభినందించారు.ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినందుకు సిపిఎం జిల్లా కమిటీ నుంచి అభినందనలు తెలియజేస్తున్నట్లు భూక్య.వీరభద్రం అన్నారు.ఈ దశ దినకర్మకు సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, బిఆర్ఎస్ నాయకులు ఉమా శంకర్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ బాబు,సిపిఎం నాయకులు యనమనగండ్ల రవి,వల్లే బోయిన కొండల రావు, శాఖ కార్యదర్శి మాలోతు రామకోటి, బానోతు కిషన్, కొండ వెంకటేశ్వర్లు సురభి నరేష్ మన్యం బ్రహ్మయ్య పేరు రాములు భారత లక్ష్మి షేర్ లలితమ్మ, ఎర్రిపోతు నాగయ్య, సురభాగ సర్వయ్య, బిఆర్ఎస్ నాయకులు బానోత్ కుమార్,మాలోత్ కిషోర్,రోశయ్య పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సోమవారం వ్యవసాయ మార్కెట్ లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రైతులకు, హమాలీలకు, దడవాయిలకు, గుమస్తాలకు, వ్యాపారస్తులకు సుమారు ఐదు వేల (5000)మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ చిన్ని కృష్ణారావు గారు, ఉపాధ్యక్షుడు శ్రీ సోమ నరసింహారావు ( జీ.వై నరేష్ )గారు, సహాయ కార్యదర్శి శ్రీ మన్నెం కృష్ణయ్య గారు, కోశాధికారి శ్రీ తల్లాడ రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీ రుద్రాక్షల మల్లేశం, ఛాంబర్ సెంట్రల్ ఈసీ సభ్యులు పాయల నాగేశ్వరావు, కైలాసపు వేణుగోపాలరావు, దిగుమతి శాఖ కార్యదర్శి ఉప్పల్ రావు, మిర్చి శాఖ కార్యదర్శి యడ్లపల్లి సతీష్ కుమార్ గారు తదితరులు



పాల్గొన్నారు.

# బావిలో దూకిన భార్యను రక్షించబోయి భర్త, స్నేహితుడు మృతి

### భౌతిక కాయలను సందర్శించిన ఎమ్మెల్యే కందాల

### దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**నేలకొండపల్లి 24 కెరటం న్యూస్**

కుటుంబ కలహాలు నేపథ్యంలో బావిలో దూకిన భార్యను కాపాడబోయి భర్త కర్లపూడి నాగరాజు (22) అతని స్నేహితుడు ఎండ్రాతి జోజి (26) ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని అప్పలనరసింహపురం గ్రామంలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కర్లపూడి నాగరాజు, భార్య రమణమ్మకు మధ్య ఆదివారం రాత్రి గొడవ జరిగింది. భర్త ప్రవర్తనతో విసిగిపోయి తీవ్ర మనస్తాపం చెందిన భార్య రమణమ్మ కోపంతో ఊరు ప్రక్కన ఉన్న వ్యవసాయ బావిలో దూకి చనిపోయేందుకు వెళ్ళింది. తన భార్య నిజంగానే బావిలో దూకుతుందేమో అనే భయంతో తన స్నేహితుడు ఎండ్రాతి జోజిని పిలిచి జరిగిన విషయం చెప్పాడు. ఇద్దరు కలిసి రమణమ్మను వెతికెందుకు వ్యవసాయ బావుల చుట్టూ తిరిగారు. చివరిగా మరో బావి వద్దకు వెళుతుండగా అప్పటికే బావిలోకి దూకేందుకు వెళ్లిన రమణమ్మ భయంతో బావిలో దూకే సాహసం చేయలేక ఆగిపోయింది. వారి రాకను గమనించిన రమణమ్మ ఒక్కసారిగా బావిలోకి దూకింది. రమణమ్మ బావిలోకి దూకడాన్ని చూసిన వారిద్దరూ ఆమెను కాపాడేందుకు వారు కూడా బావిలోకి దూకారు. బావి సుమారు 20 అడుగుల పైగా లోతుగా ఉండడంతో నాగరాజు దూకిన వెంటనే బావి అడుగుభాగానికి చేరుకొని పైకి రాలేక గల్లంతయ్యాడు. భార్య రమణమ్మ దూకిన వెంటనే ఒక్కసారిగా నీటి పైకి రావడంతో నాగరాజు స్నేహితుడు జోజి ఆమెను ఒడ్డుకు చేర్చి తను మాత్రం ఊపిరాడక బావినీటిలో మునిగిపోయాడు. బావినీటిలో గల్లంతైన నాగరాజు, స్నేహితుడు జోజి మరణించడంతో అప్పల నరసింహాపురంలో విషాదం అలముకుంది. నాగరాజు భార్య రమణమ్మ క్షణికావేశంలో చేసిన పొరపాటు కారణంగా నాగరాజుతో పాటు స్నేహితుడు జోజి కూడా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. నాగరాజు పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తుండగా, జోజి కూలి పనులు చేసుకుంటూ





కుటుంబం వెల్లదీస్తున్నాడు. నాగరాజుకు భార్య ఒక కుమారుడు కుమార్తె ఉండగా జోజికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని బాధితు కుటుంబాలను పరామర్శించారు. భౌతిక కాయాలను సందర్శించి పూల మాలులు వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మృతుల దహన సంస్కారాలకు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కోటి సైదారెడ్డి, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన దృశ్యమాలిక















## వడగండ్ల వానతో నేలరాలిన ధాన్యం

### కన్నీటి పర్యంతమైన కౌలు రైతు

**నేలకొండపల్లి 24 కెరటం న్యూస్**

ఆదివారం కురిసిన వడగండ్ల వానతో పొలంలో నిలువున ఉన్న ధాన్యం నేలరాలింది. దీంతో కన్నీటి పర్యంతమైన కౌలు రైతు వ్యధ పలువురిని బాధించింది. వివరాలు ప్రకారం నేలకొండపల్లి రెవెన్యూ పరిధిలోని ఆచార్లగూడెం క్రాస్ రోడ్ బైపాస్ వద్ద 142/4 ,142 / 6 సర్వే నవంబర్లో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు యాతాకుల రత్తయ్య సాగు చేశాడు. పొలంలో 1010 వరి రకం విత్తనాన్ని సాగు చేశాడు. ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి వరి పొలం నిలువు ఉండగానే 80 శాతం దాన్యం పూర్తిగా రాలి నేలమట్టమయింది. ఆరుగాలం కష్టపడి అందని కాడికి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ధాన్యం పండించగా చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో పంట మొత్తం నేలమట్టం కావడంతో కౌలు రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. ఒకవైపు అధిక కౌలు, పెట్టుబడులు వెరసి ప్రకృతి బీభత్సంతో అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. ఇంత జరుగుతున్న కౌలు రైతు పట్ల ప్రభుత్వానికి కనికరం లేదని కౌలు రైతు రత్తయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. కనీసం కౌలు రైతులకు సైతం రైతుబంధు వర్తింపజేయాలని అనేకమార్లు అధికారులకు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం దారుణమ న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులు పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, రైతుబంధు వర్తింపజేయడంతోపాటు ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

